క్లుప్తంగా

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



కేశంపేట: మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని దేవాలయంలో గురువారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కల్యాణం ఏర్పాట్లను చేపట్టారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కుమారుడు ఎల్లనమోని మురళీకృష్ణ, బిందు దంపతులు కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీ నారాయణగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, నవీన్‌కుమార్, మల్లేష్ యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, యాదగిరి రావు, జగన్‌రెడ్డి, సాజిద్ పాల్గొన్నారు.

కేసీఆర్ పేరిట తిరుమలలో పూజలు



పూజల అనంతరం వైవీ సుబ్బారెడ్డితో ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకున్నారు. గురువారం తిరుపతి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ టీటీడీ బోర్డు చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కేశంపేట: మండల పరిధిలోని అల్వాల గ్రామ శివారులోని తులవానిగడ్డలో పునః నిర్మించిన దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా గురువారం శ్రీరామలింగేశ్వరస్వామి పరివార సమేత దేవత విగ్రహాల ప్రతిష్ఠాపనను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, నర్సింలు, అంజయ్య, అల్వాల ఎంపీటీసీ సురేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

మామిడిపల్లిలో హోంమంత్రి


నందిగామ: మండల పరిధిలోని మామిడిపల్లిని గురువారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూ ద్ అలీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయ న కుటుంబ సభ్యులు ఇటీవల గ్రామ శివారులో కొనుగోలు చేసిన భూమిని పరిశీలించారు. అనంతరం డైరీ ఫాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామ శివారులో సుమారు 50 ఎకరాల ను తమిళనాడుకు చెందిన వారి నుంచి ఇటీవల హోంమంత్రి కుటుంబ సభ్యులు, బంధువులు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు కొంత భూమి వారి పేరున రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.

కల్యాణం..కమనీయం



పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

షాద్‌నగర్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి సమీపంలోని శివాలయంలో గురువారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఎంతో కమనీయంగా జరిగింది. కల్యాణోత్సవం సందర్భంగా శివాలయంలో శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంలోని పురవీధుల మీదుగా పల్లకీసేవ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ రంజిత్‌రెడ్డి గురువారం వికారాబాద్ పర్యటనకు బయలుదేరారు. మధ్యలో చేవెళ్ల పట్టణంలోని ఓ దుకాణం వద్ద ఆగి ఛాయ్ తాగారు. అక్కడ కాసేపు పార్టీ కార్యకర్తలతో ముచ్చటించారు. ఛాయ్ బాగుందని హోటల్ యజమాని మహమూద్‌ను ఎంపీ అభినందించారు.

– చేవెళ్ల

భక్తుల కొంగుబంగారం..
రామలింగేశ్వరస్వామి

- శ్రీరాముడే స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించాడని ప్రతీతి.
- రామేశ్వరంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు
- ఈ నెల 22 వరకు కొనసాగనున్న జాతర

షాద్‌నగర్: కోరిన కోర్కెలు తీరుస్తూ.. భక్తుల పాలిట కొంగు బంగారంలా వెలుగొందుతోంది. పవిత్రత సంతరించుకొని శోభాయమానంగా భక్తజనుల పూజలందుకుంటున్న నిర్మల భావిత శోభిత లింగంగా విరాజిల్లుతుంది ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరంలో వెలిసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఆలయ చరిత్ర

రామేశ్వరం గ్రామంలో వెలిసిన శివలింగాన్ని సాక్ష్యాత్తు శ్రీరామచంద్రుడే ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతుంది. సీతను అన్వేషించడంలో భాగంగా లంకకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో దండకారణ్యమైన ఈ ప్రాంతంలో రాముడు సేద తీరాడని పురాణాలు చెబుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా శ్రీరాముడే ఈ లింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. లింగ ప్రతిష్ఠ అనంతరం లింగం భూగర్భంలోకి కుంగిపోయింది. ఆ తర్వాత రామేశ్వరం కొండల మధ్య మాణిక్య ప్రభు అనే శిష్యుడు నర్సింహ్మారాములనే భక్తులు కఠోరమైన తపస్సు



రామేశ్వరం దేవాలయ గోపురం

చేస్తుండగా వారికి స్వప్నంలో రామలింగేశ్వరుడు ప్రత్యక్షమై బదిరి వృక్షం కింద భూగర్భంలో కుదించుకుపోయిన శివలింగానికి పూజలు చేయాలని ఆజ్ఞాపించారు. దీంతో నర్సింహ్మా రాములు అనే శిష్యుడు ఈ శివలింగాన్ని వెలికి తీసి పూజలు నిర్వహించారు. ఆ రోజు నుంచి రామేశ్వరంలో భక్తజన సందోహంతో నిత్య పూజలతో ఉత్తర రామేశ్వరం దేవాలయం కళకళలాడుతుంది.

మహిమగల శివలింగం

సాక్ష్యాత్తు శ్రీరాముడే శివలింగాన్ని ప్రతిష్ఠించినందున ఈ క్షేత్రానికి రామేశ్వరం అని పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ శివలింగం ఎంతో మహిమగలదని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయంలో ఉన్న లింగానికి ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా శివలింగం పరిమాణం క్రమేణా పెరుగుతూ ఎంతో మంది భక్త జనులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది.



కోనేటిలో ఏర్పాటు చేసిన శివుడి విగ్రహం

ఇలా లింగం పెరిగిన సమయాల్లో పగుళ్లు ఏర్పడగా ఆలయ నిర్వాహకులు పగుళ్లను సిమెంట్‌తో మూసేస్తుంటారు.

ఎంతో ఆహ్లాదకరమైన ప్రాంతం

జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్లే రహదారిలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు పది కిలోమీటర్ల దూరంలో ఉంది. షాద్‌నగర్ పరిధిలోని రాయికల్ గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో రామేశ్వరం దేవాలయం ఉంది. ఈ దేవాలయం చుట్టూ కొండల మధ్య కోనేరు పక్కన దేవాలయం ఉండడంతో ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. శివలింగం ఉన్న దేవాలయానికి కొద్ది దూరంలో కొండపై పార్వతీదేవీ ఆలయం ఉంది. శివలింగానికి పూజలు నిర్వహించిన భక్తులందరు తప్పకుండా కొండపై ఉన్న పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

ఉత్తర రామేశ్వరం దేవాలయంలో ప్రతిఏడాది అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వస్తారు. స్థానికంగా ఉండే భక్తులే కాకుండా హైదరాబాద్, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, తాండూర్, వికారాబాద్, గద్వాల, తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు. ఫిబ్రవరి 14న ప్రారంభమైన ఉత్సవాలు 22వరకు కొనసాగుతాయి.

“ కోరిన కోర్కెలు తీర్చే దైవం



రాముడే స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించడంతో ఈ లింగానికి ఎంతో మహిమ ఉంది. భక్తులు కోరిన కోరికలు తీరుతాయి. ఉత్తర రామేశ్వరం దేవాలయంలో వెలిసిన శివలింగానికి పూజలు నిర్వహిస్తే ఎంతో పుణ్యం లభిస్తుంది. ఏటా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం. దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– సంపత్‌కుమార్, సర్పంచ్, రామేశ్వరం

నిబంధనలు తప్పనిసరి

రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్



తనిఖీలు చేస్తున్న ఎస్సై ఎక్బాల్

మొయినాబాద్‌రూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్ సూచించారు. మండలంలోని జేబీఐటీ కళాశాల ముందు గురువారం ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్బాల్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకపోవడంతో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందారని తెలిపారు

నాగిరెడ్డిగూడ తాత్కాలిక సర్పంచ్‌గా లక్ష్మమ్మ

మొయినాబాద్: మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా లక్ష్మమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. నాగిరెడ్డిగూడ సర్పంచ్ వర్ధన్ గత రెండున్నర ఏళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అప్పటి ఉపసర్పంచ్ సురేందర్‌గౌడ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇటీవల పంచాయతీ పాలకవర్గ సభ్యులు సురేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు. దీంతో ఉపసర్పంచ్‌గా లక్ష్మమ్మను ఎన్నుకున్నారు. లక్ష్మమ్మకు జిల్లా కలెక్టర్ తాత్కాలిక సర్పంచ్ బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

గర్భిణులకు విధిగా టీకాలు వేయించాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: ఆరోగ్య సిబ్బంది గర్భిణులకు, చిన్నారులకు ఎప్పటికప్పుడు విధిగా టీకాలు వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. గురువారం పట్టణంలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, డీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బుధ, శని వారాల్లో విధిగా వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి గర్భిణులను గుర్తించి వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. అలాగే, వారికి క్రమం తప్పకుండా టీటీ టీకాలను వేయించాలని, రక్తం తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

ఐరన్, పోలిక్ మాత్రలను పంపిణీ చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి సంఖ్య పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి వివరించాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా టీబీ వ్యాధి బారిన పడినట్లయితే వారికి విధిగా పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సూపర్ వైజర్ మెర్లిన్, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఆశీర్వదించండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

బీజేపీ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి

కేశంపేట: బీజేపీని రాష్ట్రంలో ఆశీర్వాదించాలని బీజేపీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను కేశంపేట బూత్ అధ్యక్షుడు శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదన్నారు. కేసీఆర్ తన రాజకీయాల కోసం రాష్ట్ర సొమ్మును ఇతర రాష్ట్రాల్లో పంచుతున్నాడని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తామే అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీని ఆశీర్వాదించాలని ఆయన కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో బీజేపీ ఉంటే అభివృద్ధికి కొదవ ఉండదన్నారు. రాష్ట్రం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసికట్టుగా పోటీకి వచ్చిన రానున్న రోజుల్లో బీజేపీనే అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బాబయ్య, రాఘురామ్‌గౌడ్, శ్రీను, మధుసూదన్‌రెడ్డి, ఉదయ్, ఐలయ్య, శేఖర్, లింగయ్య, విట్టల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

ఎంపీపీ ప్రశాంతిరెడ్డి

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాలల్లో క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఇంటిరాక్టివ్ సైన్స్ ల్యాబ్‌ను ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ శంకర్‌రాథోడ్, సర్పంచ్ ఇస్మత్‌బేగం, సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ముంతాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు



సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రశాంతిరెడ్డి, ఎంపీడీఓ, ఎంఈఓ, సర్పంచ్

చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు మరిన్ని బహుళజాతి సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ శంకర్‌రాథోడ్‌లు మాట్లాడుతూ.. టెక్నాలజీలో ప్రతిభను పెంచడానికి క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు చేస్తున్న కృషి ఎంతో బాగుందన్నారు. మారుమూల గ్రామాల విద్యార్థులకు విద్యపట్ల ఆసక్తిని కలిగించే దిశగా వారి సంస్థ చేస్తున్న కృషి ఎనలేదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సర్పంచ్ ఇస్మత్‌బేగం, ఎస్ఎంసీ చైర్మన్ షబ్బీర్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆయూబ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, విజయలక్ష్మి, ఝాన్సీ, యునైటెడ్ వే ఆఫ్ ప్రతినిధులు శ్రీనివాస్ తదితరులున్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

కొందుర్గు: సీఎం కేసీఆర్ జన్మదినం వేడుకల్లో భాగంగా శుక్రవారం కొందుర్గు బస్టాండ్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీ.దర్ రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

షాద్‌నగర్‌టౌన్: సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

చేవెళ్ల: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమ్మెట సర్పంచ్ తులసీరాజు, ఉప సర్పంచ్ కృష్ణగౌడ్‌లు అన్నారు. మండలంలోని కమ్మెట గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన శశిధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ.. గ్రామాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. పేద ప్రజలు వారి ఆరోగ్యల పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్య ఖర్చులకు భయపడి గ్రామీణ ప్రజలు ఆస్పత్రులకు వెళ్లకుండా ఉండే అవకాశం ఉంటుందని అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరాలు మేలుచేస్తాయని చెప్పారు. వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేసినట్లు శశిధర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు

ఆయుష్మాన్ భారత్ పేదలకు వరం

బీజేపీ నాయకుడు బాబయ్య

కొత్తూరు: పేదల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం వరంలాంటిదని బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం బీజేపీ నాయకుడు నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలువురికి ఆయుష్మాన్‌భారత్ బీమా కార్డులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా తక్కువ ఆదాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులని వివరించారు. కేంద్రం పేదల శ్రేయస్సు కోసం సుకన్య సమృద్ధి యోజన, ఫసల్‌బీమాతో పాటు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మిథున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, రణధీర్‌గౌడ్, శేఖర్, సుధాకర్‌రెడ్డి, జగన్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేసే నాయకుడికే పట్టం

కొందుర్గు: ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసే నాయకుడినే ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. గురువారం టీఎస్ యూటీఎఫ్ నాయకులు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో పర్యటించి మాణిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక వసతులు లేక, సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని, అదేవిధంగా ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ఉపాధ్యాయులు 317 జీఓ వల్ల స్థానికతను కోల్పోయి మారుమూల ప్రాంతాలకు బదిలీ కావడం జరిగిందని ఇలాంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా పోరాటం చేసే నాయకుడు మాణిక్‌రెడ్డి అని, ఇతడికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, నాయకులు వెంకటయ్య, హనుమంతు, శేఖర్ గౌడ్, కృష్ణ, ప్రేమ్‌సాగర్, రాజ్‌కుమార్, శివారెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో...

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి మద్దతుగా కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో పీఆర్టీయూ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ మాట్లాడుతూ.. చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, జగన్, శ్రీధర్ రెడ్డి, సర్వమంగళం, నరేందర్, శ్రీనివాసు రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియామకంతోనే విద్య

మొయినాబాద్: ప్రభుత్వం కొత్త రిక్రూట్‌మెంట్ ద్వారా ఉపాధ్యాయులను నియమిస్తేనే పేద విద్యార్థులకు సరైన విద్య అందుతుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద మంగళారం, చందానగర్, వెంకటాపూర్ తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పీఆర్టీయూ పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జక్కని బందయ్య, నాయకులు సంజీవకుమార్, రాములు, శ్రీనివాస్, సురేష్, మెహర్‌ఉన్నిస్సాబేగం, నరేందర్, బిలాల్, కళావతి తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: ప్రచారం చేస్తున్న ఎస్టీయూ జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు

ఎస్టీయూతోనే సమస్యల పరిష్కారం

చేవెళ్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఎస్టీయూతోనే సాధ్యమని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ ఉన్నత , జిల్లాపరిషత్ పాఠశాలలు, కేజీబీవీవీ, దేవునిఎర్రవల్లి, ఊరేళ్ల, ఖానాపూర్, కౌకుంట్ల, తదితర పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ముప్పైసంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎస్టీయూ అధికారిక అభ్యర్థి భుజంగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



కొందుర్గు: మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

గెలిపించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచి వారి సమస్యలను గాలికి వదిలేసిన నేటి ఎమ్మెల్సీలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా డబ్బులు ఎర చూపి ఓట్లు వేయించుకోవడం అప్రజాసామ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వత్తాసు పాడుతూ ధనార్జనే ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను ఓడించాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలపై భుజంగరావు నిరంతరం పోరాడుతారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.వి. సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజాపాషా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఆనందం, పరమేశ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వం దిగిరాకుంటే భూపోరాటం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల: ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. రామస్వామి అన్నారు. మండలకేంద్రంలో గురువారం భూపోరాటంలో భాగంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు మూడవ రోజు అండగా నిలబడ్డారు. వారి గుడిసెల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. ధనవంతులు, భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను అక్రమించి దర్జాగా అనుభవిస్తుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. పేదవారు 60 గజాల స్థలాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి పలు సందర్భాల్లో వినతులు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో విసుగు చెంది సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటాలకు సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే భూపోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు సత్తిరెడ్డి, సత్యనారాయణ, సుధాకర్‌గౌడ్, మక్బుల్, మల్లేశ్, మంజుల, మాధవి, విజయమ్మ, అనసూయ, సాయిలమ్మ, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నేత రామస్వామి

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి



పరీక్షా ప్యాడ్‌లను అందజేస్తున్న విజయలక్ష్మి

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

శంకర్‌పల్లి: ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పరీక్షా ప్యాడ్‌లను, స్టేషనరీని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ 'మన ఊరు– మన బడి' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్వేతపాండు రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



కేశంపేట: మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని దేవాలయంలో గురువారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఎల్లగనమోని రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కల్యాణం ఏర్పాట్లను చేపట్టారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కుమారుడు ఎల్లగనమోని మురళీకృష్ణ, బిందు దంపతులు కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీ నారాయణగౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నవీన్‌కుమార్, మల్లేష్ యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, యాదగిరిరావు, జగన్‌రెడ్డి, సాజిద్ పాల్గొన్నారు.

కేసీఆర్ పేరిట తిరుమలలో పూజలు



పూజల అనంతరం వైవీ సుబ్బారెడ్డితో ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకున్నారు. గురువారం తిరుపతి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ టీటీడీ బోర్డు చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కేశంపేట: మండల పరిధిలోని అల్వాల గ్రామ శివారులోని తులవానిగడ్డలో పునః నిర్మించిన దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా గురువారం శ్రీరామలింగేశ్వరస్వామి పరివార సమేత దేవత విగ్రహాల ప్రతిష్ఠాపనను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మిధున్‌రెడ్డి, నర్సింలు, అంజయ్య, అల్వాల ఎంపీటీసీ సురేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

మామిడిపల్లిలో హోంమంత్రి

నందిగామ: మండల పరిధిలోని మామిడిపల్లిని గురువారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూ ద్ అలీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయ న కుటుంబ సభ్యులు ఇటీవల గ్రామ శివారులో కొనుగోలు చేసిన భూమిని పరిశీలించారు. అనంతరం డైరీ ఫాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామ శివారులో సుమారు 50 ఎకరాల ను తమిళనాడుకు చెందిన వారి నుంచి ఇటీవల హోంమంత్రి కుటుంబ సభ్యులు, బంధువులు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు కొంత భూమి వారి పేరున రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.

కల్యాణం..కమనీయం



పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

షాద్‌నగర్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి సమీపంలోని శివాలయంలో గురువారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఎంతో కమనీయంగా జరిగింది. కల్యాణోత్సవం సందర్భంగా శివాలయంలో శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంలోని పురవీధుల మీదుగా పల్లకీసేవ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ రంజిత్‌రెడ్డి గురువారం వికారాబాద్ పర్యటనకు బయలుదేరారు. మధ్యలో చేవెళ్ల పట్టణంలోని ఓ దుకాణం వద్ద ఆగి ఛాయ్ తాగారు. అక్కడ కాసేపు పార్టీ కార్యకర్తలతో ముచ్చటించారు. ఛాయ్ బాగుందని హోటల్ యజమాని మహమూద్‌ను ఎంపీ అభినందించారు.

– చేవెళ్ల

భక్తుల కొంగుబంగారం..
రామలింగేశ్వరస్వామి

- శ్రీరాముడే స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించాడని ప్రతీతి.
- రామేశ్వరంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు
- ఈ నెల 22 వరకు కొనసాగనున్న జాతర

షాద్‌నగర్: కోరిన కోర్కెలు తీరుస్తూ.. భక్తుల పాలిట కొంగు బంగారంలా వెలుగొందుతోంది. పవిత్రత సంతరించుకొని శోభాయమానంగా భక్తజనుల పూజలందుకుంటున్న నిర్మల భావిత శోభిత లింగంగా విరాజిల్లుతుంది ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరంలో వెలిసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఆలయ చరిత్ర

రామేశ్వరం గ్రామంలో వెలిసిన శివలింగాన్ని సాక్ష్యాత్తు శ్రీరామచంద్రుడే ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతుంది. సీతను అన్వేషించడంలో భాగంగా లంకకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో దండకారణ్యమైన ఈ ప్రాంతంలో రాముడు సేద తీరాడని పురాణాలు చెబుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా శ్రీరాముడే ఈ లింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. లింగ ప్రతిష్ఠ అనంతరం లింగం భూగర్భంలోకి కుంగిపోయింది. ఆ తర్వాత రామేశ్వరం కొండల మధ్య మాణిక్య ప్రభు అనే శిష్యుడు నర్సింహ్మారాములనే భక్తులు కఠోరమైన తపస్సు



రామేశ్వరం దేవాలయ గోపురం

చేస్తుండగా వారికి స్వప్నంలో రామలింగేశ్వరుడు ప్రత్యక్షమై బదిరి వృక్షం కింద భూగర్భంలో కుదించుకుపోయిన శివలింగానికి పూజలు చేయాలని ఆజ్ఞాపించారు. దీంతో నర్సింహ్మా రాములు అనే శిష్యుడు ఈ శివలింగాన్ని వెలికి తీసి పూజలు నిర్వహించారు. ఆ రోజు నుంచి రామేశ్వరంలో భక్తజన సందోహంతో నిత్య పూజలతో ఉత్తర రామేశ్వరం దేవాలయం కళకళలాడుతుంది.

మహిమగల శివలింగం

సాక్ష్యాత్తు శ్రీరాముడే శివలింగాన్ని ప్రతిష్ఠించినందున ఈ క్షేత్రానికి రామేశ్వరం అని పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ శివలింగం ఎంతో మహిమగలదని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయంలో ఉన్న లింగానికి ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా శివలింగం పరిమాణం క్రమేణా పెరుగుతూ ఎంతో మంది భక్త జనులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది.



కోనేటిలో ఏర్పాటు చేసిన శివుడి విగ్రహం

ఇలా లింగం పెరిగిన సమయాల్లో పగుళ్ల ఏర్పడగా ఆలయ నిర్వాహకులు పగుళ్ళను సిమెంట్‌తో మూసేస్తుంటారు.

ఎంతో ఆహ్లాదకరమైన ప్రాంతం

జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్లే రహదారిలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు పది కిలోమీటర్ల దూరంలో ఉంది. షాద్‌నగర్ పరిధిలోని రాయికల్ గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో రామేశ్వరం దేవాలయం ఉంది. ఈ దేవాలయం చుట్టూ కొండల మధ్య కోనేరు పక్కన దేవాలయం ఉండడంతో ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. శివలింగం ఉన్న దేవాలయానికి కొద్ది దూరంలో కొండపై పార్వతీదేవీ ఆలయం ఉంది. శివలింగానికి పూజలు నిర్వహించిన భక్తులందరు తప్పకుండా కొండపై ఉన్న పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

ఉత్తర రామేశ్వరం దేవాలయంలో ప్రతిఏడాది అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వస్తారు. స్థానికంగా ఉండే భక్తులే కాకుండా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, తాండూర్, వికారాబాద్, గద్వాల, తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు. ఫిబ్రవరి 14న ప్రారంభమైన ఉత్సవాలు 22వరకు కొనసాగుతాయి.

"కోరిన కోర్కెలు తీర్చే దైవం



రాముడే స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించడంతో ఈ లింగానికి ఎంతో మహిమ ఉంది. భక్తులు కోరిన కోరికలు తీరుతాయి. ఉత్తర రామేశ్వరం దేవాలయంలో వెలిసిన శివలింగానికి పూజలు నిర్వహిస్తే ఎంతో పుణ్యం లభిస్తుంది. ఏటా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం. దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– సంపత్‌కుమార్, సర్పంచ్, రామేశ్వరం

నిబంధనలు తప్పనిసరి

రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్



తనిఖీలు చేస్తున్న ఎస్సై ఎక్బాల్

మొయినాబాద్‌రూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఎస్సై ఎక్బాల్ సూచించారు. మండలంలోని జేబీఐటీ కళాశాల ముందు గురువారం ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్బాల్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకపోవడంతో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందారని తెలిపారు

నాగిరెడ్డిగూడ తాత్కాలిక సర్పంచ్‌గా లక్ష్మమ్మ

మొయినాబాద్: మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా లక్ష్మమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. నాగిరెడ్డిగూడ సర్పంచ్ వర్ధన్ గత రెండున్నర ఏళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అప్పటి ఉపసర్పంచ్ సురేందర్‌గౌడ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇటీవల పంచాయతీ పాలకవర్గ సభ్యులు సురేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు. దీంతో ఉపసర్పంచ్‌గా లక్ష్మమ్మను ఎన్నుకున్నారు. లక్ష్మమ్మకు జిల్లా కలెక్టర్ తాత్కాలిక సర్పంచ్ బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

గర్భిణులకు విధిగా టీకాలు వేయించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: ఆరోగ్య సిబ్బంది గర్భిణులకు, చిన్నారులకు ఎప్పటికప్పుడు విధిగా టీకాలు వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. గురువారం పట్టణంలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, డీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బుధ, శని వారాల్లో విధిగా వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి గర్భిణులను గుర్తించి వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. అలాగే, వారికి క్రమం తప్పకుండా టీటీ టీకాలను వేయించాలని, రక్తం తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

ఐరన్, పోలిక్ మాత్రలను పంపిణీ చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి సంఖ్య పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి వివరించాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా టీబీ వ్యాధి బారిన పడినట్లయితే వారికి విధిగా పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సూపర్ వైజర్ మెర్లిన్, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఆశీర్వదించండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

బీజేపీ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి

కేశంపేట: బీజేపీని రాష్ట్రంలో ఆశీర్వాదించాలని బీజేపీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను కేశంపేట బూత్ అధ్యక్షుడు శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదన్నారు. కేసీఆర్ తన రాజకీయాల కోసం రాష్ట్ర సొమ్మును ఇతర రాష్ట్రాల్లో పంచుతున్నాడని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తామే అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీని ఆశీర్వాదించాలని ఆయన కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో బీజేపీ ఉంటే అభివృద్ధికి కొదవ ఉండదన్నారు. రాష్ట్రం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసికట్టుగా పోటీకి వచ్చిన రానున్న రోజుల్లో బీజేపీనే అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బాబయ్య, రాఘురామ్‌గౌడ్, శ్రీను, మధుసూదన్‌రెడ్డి, ఉదయ్, ఐలయ్య, శేఖర్, లింగయ్య, విట్టల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

ఎంపీపీ ప్రశాంతిరెడ్డి

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాలల్లో క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఇంటరాక్టివ్ సైన్స్ ల్యాబ్‌ను ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ శంకర్‌రాథోడ్, సర్పంచ్ ఇస్మత్‌బేగం, సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ముంతాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు



సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రశాంతిరెడ్డి, ఎంపీడీఓ, ఎంఈఓ, సర్పంచ్

చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు మరిన్ని బహుళజాతి సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ శంకర్‌రాథోడ్‌లు మాట్లాడుతూ.. టెక్నాలజీలో ప్రతిభను పెంచడానికి క్వాల్కమ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు చేస్తున్న కృషి ఎంతో బాగుందన్నారు. మారుమూల గ్రామాల విద్యార్థులకు విద్యపట్ల ఆసక్తిని కలిగించే దిశగా వారి సంస్థ చేస్తున్న కృషి ఎనలేదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సర్పంచ్ ఇస్మత్‌బేగం, ఎస్ఎంసీ చైర్మన్ షబ్బీర్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆయూబ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, విజయలక్ష్మి, ఝాన్సీ, యునైటెడ్ వే ఆఫ్ ప్రతినిధులు శ్రీనివాస్ తదితరులున్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

కొందుర్గు: సీఎం కేసీఆర్ జన్మదినం వేడుకల్లో భాగంగా శుక్రవారం కొందుర్గు బస్టాండ్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీ.దర్ రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

షాద్‌నగర్‌టౌన్: సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్ తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

చేవెళ్ల: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమ్మెట సర్పంచ్ తులసీరాజు, ఉప సర్పంచ్ కృష్ణగౌడ్‌లు అన్నారు. మండలంలోని కమ్మెట గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన శశిధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ.. గ్రామాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. పేద ప్రజలు వారి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్య ఖర్చులకు భయపడి గ్రామీణ ప్రజలు ఆస్పత్రులకు వెళ్లకుండా ఉండే అవకాశం ఉంటుందని అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరాలు మేలుచేస్తాయని చెప్పారు. వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో



గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు

106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేసినట్లు శశిధర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ పేదలకు వరం

బీజేపీ నాయకుడు బాబయ్య

కొత్తూరు: పేదల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం వరం లాంటిదని బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం బీజేపీ నాయకుడు నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలువురికి ఆయుష్మాన్‌భారత్ బీమా కార్డులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా తక్కువ ఆదాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులని వివరించారు. కేంద్రం పేదల శ్రేయస్సు కోసం సుకన్య సమృద్ధి యోజన, ఫసల్‌బీమాతో పాటు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మిధున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, రణధీర్‌గౌడ్, శేఖర్, సుధాకర్‌రెడ్డి, జగన్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేసే నాయకుడికే పట్టం

కొందుర్గు: ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసే నాయకుడినే ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. గురువారం టీఎస్ యూటీఎఫ్ నాయకులు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో పర్యటించి మాణిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక వసతులు లేక, సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని, అదేవిధంగా ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ఉపాధ్యాయులు 317 జీఓ వల్ల స్థానికతను కోల్పోయి మారుమూల ప్రాంతాలకు బదిలీ కావడం జరిగిందని ఇలాంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా పోరాటం చేసే నాయకుడు మాణిక్‌రెడ్డి అని, ఇతడికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, నాయకులు వెంకటయ్య, హనుమంతు, శేఖర్ గౌడ్, కృష్ణ, ప్రేమ్‌సాగర్, రాజ్‌కుమార్, శివారెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో...

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి మద్దతుగా కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో పీఆర్టీయూ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ మాట్లాడుతూ.. చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, జగన్, శ్రీధర్ రెడ్డి, సర్వమంగళం, నరేందర్, శ్రీనివాసురెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియామకంతోనే విద్య

మొయినాబాద్: ప్రభుత్వం కొత్త రిక్రూట్‌మెంట్ ద్వారా ఉపాధ్యాయులను నియమిస్తేనే పేద విద్యార్థులకు సరైన విద్య అందుతుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద మంగళారం, చందానగర్, వెంటాపూర్ తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పీఆర్టీయూ పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జక్కని బందయ్య, నాయకులు సంజీవకుమార్, రాములు, శ్రీనివాస్, సురేష్, మెహర్‌ఉన్నిస్సాబేగం, నరేందర్, బిలాల్, కళావతి తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: ప్రచారం చేస్తున్న ఎస్టీయూ జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు

ఎస్టీయూతోనే సమస్యల పరిష్కారం

చేవెళ్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఎస్టీయూతోనే సాధ్యమని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ ఉన్నత , జిల్లాపరిషత్ పాఠశాలలు, కేజీబీవీవీ, దేవునిఎర్రవల్లి, ఊరేళ్ల, ఖానాపూర్, కౌకుంట్ల, తదితర పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ముప్పై సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎస్టీయూ అధికారిక అభ్యర్థి భుజరంగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



కొందుర్గు: మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

గెలిపించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచి వారి సమస్యలను గాలికి వదిలేసిన నేటి ఎమ్మెల్సీలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా డబ్బులు ఎర చూపి ఓట్లు వేయించుకోవడం అప్రజాస్వామ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వత్తాసు పాడుతూ ధనార్జనే ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను ఓడించాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలపై భుజంగరావు నిరంతరం పోరాడుతారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.వి. సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజాపాషా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఆనందం, పరమేశ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వం దిగిరాకుంటే భూపోరాటం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల: ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. రామస్వామి అన్నారు. మండలకేంద్రంలో గురువారం భూపోరాటంలో భాగంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు మూడవ రోజు అండగా నిలబడ్డారు. వారి గుడిసెల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. ధనవంతులు, భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను అక్రమించి దర్జాగా అనుభవిస్తుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. పేదవారు 60 గజాల స్థలాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి పలు సందర్భాల్లో వినతులు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో విసుగు చెంది సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటాలకు సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే భూపోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు సత్తిరెడ్డి, సత్యనారాయణ, సుధాకర్‌గౌడ్, మక్బుల్, మల్లేశ్, మంజుల, మాధవి, విజయమ్మ, అనసూయ, సాయిలమ్మ, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నేత రామస్వామి

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి



పరీక్షా ప్యాడ్‌లను అందజేస్తున్న విజయలక్ష్మి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి

శంకర్‌పల్లి: ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పరీక్షా ప్యాడ్‌లను, స్టేషనరీని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ 'మన ఊరు– మన బడి' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్వేతపాండు రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.